


# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట


### దేవరకద్ర నియోజకవర్గానికి

# రా... హరీష్ రావు

### దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** కొడంగల్ వరకు కాదు.. నువ్వు మా దేవరకద్ర నియోజకవర్గానికి రా రుణ మాఫీ అయిన రైతులను, గ్యారెంటీలు అందుకుంటున్న లబ్ధిదారులను, చూపిస్తాం. అబద్దాలతో ఇంకెన్ని రోజులు పబ్బం గడుపుతారు హరీష్ రావు అని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా జిఎంఆర్ వార్తాపత్రికతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల గురించి కూడా అబద్ధాలు మాట్లాడుతున్నావు హరీష్ రావు ఒక్కసారి గ్రామంలోకి రా తెలుస్తుంది. గ్రామాలల్లో ఇందిరమ్మ ఇండ్ల పండుగ నడుస్తుందన్నారు. రైతు భరోసా విషయంలో కూడా అబద్ధాలు మాట్లాడుతున్నావు నీ కండ్లు దొబ్బినాయా. గత సీజన్‌లో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి, 24 గంటల్లో మద్దతు ధర ఇచ్చినాం. 45 రోజుల్లో బోనస్ డబ్బులు వేశాం. అసెంబ్లీలో ఉతికి ఆరేశామంటూ అవాకులు చవాకులు పేలుచుతున్నావ్ హరీష్ రావు. అసలు నువ్వు అసెంబ్లీలో ఎక్కడున్నావ్ అసెంబ్లీలో నువ్వు అరవడం పేపర్లు చించడం తప్ప నువ్వు చేసింది ఏమీ లేదు. కమిషన్లకు కేరాఫ్ అడ్రస్ నువ్వు అవినీతికి కేరాఫ్ అడ్రస్ ఎవరు అంటూ గూగుల్ ను ప్రశ్నిస్తే బిఆర్ఎస్ పార్టీ నాయకులని వస్తుంది. ప్రపంచంలో – మిగతా2లో..



విసిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను, సంబంధిత అధికారులు

### మ్యాపింగ్ ప్రక్రియ

# పకడ్బందీగా చేపట్టాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**నారాయణపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి పురోగతి సాధించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటర్ల మ్యాపింగ్, బూత్ స్థాయి అధికారుల శిక్షణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, బూత్ స్థాయి అధికారులు సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం పూర్తి చేయాలని తెలిపారు. అలాగే బూత్ స్థాయి అధికారులకు తగిన శిక్షణ అందించడంతో పాటు ఏజెంట్లకు, రాజకీయ పార్టీలకు అవసరమైన శిక్షణ మెటీరియల్ అందజేయాలని ఆదేశించారు. ఎక్కడైనా బూత్ స్థాయి అధికారుల పోస్టులు ఖాళీగా ఉంటే వెంటనే భర్తీ చేయాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫారం6,7,8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లాకలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

# ప్రజల సంక్షేమమే ధ్యేయం

### ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

### రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల భీమా పథకం

### 109 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ గ్రామీణ మండలానికి చెందిన 109 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గత పది సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కానీ ప్రస్తుతం అర్హులైన వారికి రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ జరుగుతోందని పేర్కొన్నారు. అలాగే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, జూన్ 2 నుంచి రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల భీమా పథకం అమలు చేయనున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ, వారి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు రాజు గౌడ్, నాయకులు సుధాకర్ రెడ్డి, ధర్మాపూర్ నర్సింహ్మారెడ్డి, ప్రతాప్ రెడ్డి, రామచంద్రయ్య, ముల్లు అనిల్ కుమార్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, పండరయ్య, మోహన్ రెడ్డి, భరత్, బాబురావు, గోవింద్, లక్ష్మణ్ నాయక్, మగ్య నాయక్, సీతారాం నాయక్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు : ఎమ్మెల్యే



ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**బిజినేపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ కల అని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. మహాదేవుని పేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేస్తుందన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇంటిని పూర్తిచేసుకుని గృహప్రవేశం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించింది అని అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రోడ్లు, నీటి సదుపాయం, విద్యుత్ వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మిద్దె రాములు, చంద్రగౌడ్, జాలం నాగయ్య, గంగనమోని తిరుపతయ్య, అమృత్ రెడ్డి, మల్లికార్జు న్ రెడ్డి, హరీష్ రెడ్డి, బసవ రెడ్డి, గోవర్ధన్ బాలపీర్, కదిరే రాము, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు నిర్మాతలు మీరే..

- గ్రామీణ విద్యార్థుల్లో అపార ప్రతిభ
- ప్రతి ఇంట్లో కోహినూర్ వజ్రాల లాంటి పిల్లలు
- ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య
- జిల్లాలో ఎన్ఎంఎంఎస్ మెరిట్ స్కాలర్ షిప్ సాధించిన వారు 80లో 60 మంది మహబూబ్‌నగర్ ఫస్ట్ ద్వారా శిక్షణ పొందిన వారే
- విద్యార్థుల భవిష్యత్తుకు ఎల్లప్పుడూ నా సహకారం
- ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



స్కాలర్షిప్ పొందిన విద్యార్థులతో విప్ యెన్నం, మేయర్ మమత, నిర్వాహకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 4, ప్రభాత వార్త:** గ్రామీణ, వెనుకబడిన వర్గాల విద్యార్థుల్లో ఉన్న అపార ప్రతిభను వెలికితీయడానికి నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 30 రోజుల పాటు ఎన్ఎంఎంఎస్ మెరిట్ స్కాలర్ షిప్ కోసం రెసిడెన్షియల్ స్థాయిలో అందించిన ప్రత్యేక శిక్షణ పొంది, మెరిట్ స్కాలర్ షిప్ సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఘనంగా సన్మానించారు. అంతకు ముందు ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సరైన వాతావరణం, ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారం ఉంటే వారు ఐఎఎస్, ఐపీఎస్, ఐఐటీ, డాక్టర్, ఇంజనీర్ వంటి ఉన్నత లక్ష్యాలను సాధించగలరని అన్నారు. ప్రస్తుతం ఎంపికైన 80మంది విద్యార్థుల్లోనే భవిష్యత్ దేశ నిర్మాతలు కనిపిస్తున్నారని తెలిపారు. ఈ పిల్లలు సాధారణ కుటుంబాల నుంచి వచ్చినప్పటికీ, వారి ప్రతిభ అసాధారణమని పేర్కొన్నారు. వీరిని కంటికి రెప్పలా కాపాడుతూ, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం సమాజ బాధ్యతగా భావించాలన్నారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమానికి ఎన్ఆర్ఐలు సహా అనేక మంది మద్దతు ఇవ్వనున్నారని, ప్రస్తుతం ఈ విజయాలు పెద్దగా ప్రచారం కాకపోయినా త్వరలో రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇతర ప్రాంతాల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు ప్రారంభం కావాలని ఆకాంక్షించారు. మహబూబ్‌నగర్‌కు పెద్దగా భౌతిక సంపదలు లేకపోయినా, పిల్లల తెలివితేటలే అసలు సంపద అని పేర్కొంటూ, ప్రతి ఇంట్లో ఒక "కోహినూర్ వజ్రం" ఉందని, ఆ ప్రతిభకు సాన పెట్టితే అద్భుతాలు సాధ్యమని తెలిపారు. విద్యార్థి జీవితంలో 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉన్న ఐదు సంవత్సరాలు అత్యంత కీలకమని, ఈ దశలో క్రమశిక్షణ, మార్గనిర్దేశం కల్పిస్తే వారు అద్భుత ఫలితాలు సాధిస్తారని వివరించారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ ఏర్పాటు చేసిన క్యాంపు ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, పోటీ భావన, ఆత్మవిశ్వాసం పెంపొందుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రైవేట్ పాఠశాలలపై ఆధారపడాల్సిన – మిగతా2లో..

## ఇక ఇంటి వద్ద ఎఫ్ఐఆర్..

### పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేదు

### మహబూబ్‌నగర్ ఎస్పీ డి.జానకి

### వినూత్న విధానానికి శ్రీకారం చుట్టిన మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ శాఖ



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** బాధితులకు సౌలభ్యం కల్పించే విధంగా తెలంగాణ పోలీస్ ఇంటి వద్ద ఎఫ్ఐఆర్ నమోదు" విధానాన్ని అమలు చేస్తున్నది. వినూత్న విధానానికి మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ శాఖ శ్రీకారం చుట్టినట్లు ఎస్పీ జానకి ధరావత్ తెలిపారు. ప్రత్యేకంగా మహిళలు, పిల్లలు, బలహీన పరిస్థితుల్లో ఉన్న బాధితులకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆమె వివరించారు. లైంగిక నేరాలు, హత్యాయత్నం, గాయపరిచే ఘటనలు, దొంగతనం, దోపిడీ, చోరీ వంటి ఆస్తి సంబంధిత, పోక్సో, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ, బాల్య వివాహ నిరోధక చట్టాల వంటి సంభందహిత నరాలలో బాదితులు పోలీసు స్టేషన్‌కు రాలేని పరిస్థితులలో ఫోన్ ద్వారా సమాచారం అంధించిన యెడల వెంటనే, పోలీసు వారు వారి నివాసం లేదా తమకు అనుకూలమైన ప్రదేశమునకు వెళ్ళి ఫిర్యాదు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ఫిర్యాదుదారు ఫిర్యాదు రాయలేని పరిస్థితులలో పోలీసు వారే బాధితుని వాంగ్మూలం వారి భాషలోనే నమోదు చేసి చదివి వినిపించి వారి సంతకం తీసుకొని అక్కడినుండే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, అక్కడే ఫిర్యాదుదారునికి ఎఫ్ఐఆర్ ప్రతిని అందజేయబడుతుంది. ప్రత్యేకంగా మహిళలు, పిల్లల కేసుల్లో మహిళా పోలీసు అధికారిని తప్పనిసరిగ వెళతారు. అవసరమైతే ఇంటర్‌ప్రింటర్ లేదా ప్రత్యేక ఉపాధ్యాయుల సమక్షంలో వాంగ్మూలం తీసుకుంటారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సాక్ష్యాలను సేకరించే చర్యలు వెంటనే చేపడతారు. ఈవిధానం వల్ల ఫిర్యాదు నమోదు ఆలస్యం తగ్గుతుంది. బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్ళే భారం తగ్గుతుంది. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకొని నేరాలను నిర్భయంగా ఫిర్యాదు చేయాలని ఎస్పీ జానకి సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రజల భద్రతకు కట్టుబడి పనిచేస్తున్నదని ఎస్పీ తెలిపారు.



మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

# ఖేల్ మహోత్సవ్‌ను విజయవంతం చేయాలి

### ఏప్రిల్ 9 నుంచి 24 వరకు

### ప్రధాన్ మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్

### గ్రామీణ యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీయడమే

### ప్రధాన లక్ష్యం : మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో ఏప్రిల్ 9 నుంచి 24 వరకు నిర్వహించనున్న ప్రధాన్ మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ ద్వారా గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో – మిగతా3లో..

## రాష్ట్రానికే ఆదర్శ గ్రామంగా కొండారెడ్డి పల్లి

- పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం...
- పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు
- ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**వంగూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొం డారెడ్డిపల్లి గ్రామాన్ని రాష్ట్రానికే ఆదర్శ గ్రామంగా ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొం దించినట్లు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కు డు వంశీకృష్ణలు పేర్కొన్నారు. శనివారం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన యూనియన్ బ్యాంక్‌ను ప్రారంభించి, అదేవిధంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయాన్ని ప్రారంభించి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, డిసిసి జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి, రాష్ట్ర విద్యా కమిషన్ నెంబర్ చారకొండ వెంకటేష్‌లు హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కొండారెడ్డి పల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయని పేర్కొన్నారు . అందులో భాగంగా వివిధ శాఖల అభివృద్ధి పనులు నూతనంగా నిర్మించిన జాతీయ రహదారి పనులు, పాల శితిలీకరణ కేంద్రం భవనము, గ్రామంలో వైర్ లెస్ సి సి కెమెరా టివిల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి నూతన సోలార్ యూనిట్, నూతన యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభోత్సవం, నూతన మిషన్ భగీరథ (ఇంట్రా) పైప్ లైన్ కనెక్షన్, గ్రామంలో చిల్డ్రన్స్ పార్క్, ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయడం గ్రామప్రజలకు ఎంతో అవసరం పడుతుందన్నారు. కొండారెడ్డి పల్లి గ్రామం నుంచి పోల్కంపల్లి గ్రామానికి నూతన రోడ్డు పనులు ఇలాంటివి మరెన్నో పనులు కొండారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగిందని, రాబోయే రోజుల్లో కొండారెడ్డిపల్లి గ్రామాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేయడమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కొండారెడ్డిపల్లి గ్రామ ముద్దుబిడ్డ ఎనుమల రేవంత్‌రెడ్డి ప్రత్యేక లక్ష్యమని వారు తెలిపారు. నూతన బ్యాంక్ సేవలను మండల ప్రజలు వినియోగించుకుని ఆర్థిక లావాదేవీలను పెంచుకునేందుకు కృషి చేయాలని వారు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో పాడిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న వారే ఎక్కువ అని రైతులకు బ్యాంకు సేవలను అందుబాటులో ఉంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కృష్ణారెడ్డి, తహసీల్దార్ మురళీమోహన్, ఎంపీడీఓ బ్రహ్మాచారి, కొండారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ వెంకటయ్య, ఉప సర్పంచ్ హేమారెడ్డి, మహిళా సమైక్య అధ్యక్షురాలు నర్మదా జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిమ్ముల రాజశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల కృష్ణారెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావు, రంగాపూర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ భీమమ్మలాలు యాదవ్, నాయకులు ముత్యాల లక్ష్మారెడ్డి, యూనియన్ బ్యాంకు ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# యువతను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం..!

- ఖేలో ఇండియా ఫుట్బాల్ మైదానాన్ని పరిశీలించిన శివసేనారెడ్డి
- జర్మన్ టెక్నాలజీతో హాకీ టర్ఫ్ ఫుట్ బాల్ మైదానం ఏర్పాటు
- ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



ఫుట్‌బాల్ మైదానాన్ని పరిశీలిస్తున్న శివసేన రెడ్డి జిల్లా కలెక్టర్

**వనపర్తి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** జిల్లాలో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను, యువతను ప్రోత్సహించిక్రీడలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యమని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కొత్త కాపు శివసేనరెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కొత్త కాపు శివసేనారెడ్డి పెబ్బేరుమున్సిపాలిటీలో పర్యటించారు. స్థానికంగా ఉన్న పిజెపి క్యాంప్ ఆవరణలోని ఖేలోఇండియా ఫుట్బాల్ మైదానాన్ని పరిశీలించారు. మైదానంలో క్రీడాకారుల సౌకర్యార్థం కలెక్టర్ సొంత నిధులతో ఏర్పాటు చేయించిన హైమాస్ట్ లైటింగ్ సౌకర్యాన్ని జిల్లా కలెక్టర్‌తో కలిసి శివసేన రెడ్డి పరిశీలించారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికోసం జిల్లా కలెక్టర్ చూపిస్తున్న శ్రద్ధను అభినందించారు. అనంతరం శివసేనారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో క్రీడల అభివృద్ధికి కలెక్టర్ ఎంతో సహకారం అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా జర్మన్ టెక్నాలజీతో వనపర్తి జిల్లా పెబ్బేరులో ఒకే స్థలంలో ఫుట్బాల్, హాకీ టర్ఫ్‌తోపాటు 400 ట్రాక్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకోసం పిజేపీ క్యాంపు ఆవరణలోని మున్సిపాలిటీకి చెందిన పది ఎకరాల అనువైన స్థలాన్ని క్రీడా ప్రాధికార సంస్థ పేరున ట్రాన్స్ఫర్ చేస్తూ తీర్మానిస్తే, రూ.2.50 కోట్లతో మైదానం ఏర్పాటు చేసేందుకు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సదరు పది ఎకరాల స్థలాన్ని వెంటనే సర్వే చేసి హద్దులు గుర్తించి సదరు స్థలాన్ని క్రీడలకు కేటాయించేందుకు మున్సిపాలిటీ ద్వారా తీర్మానం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్‌కు, మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా త్వరలోనే కేలో ఇండియా ఫుట్బాల్ మైదానంలో ఏర్పాటుచేసిన హైమాస్ట్ లైటింగ్ సౌకర్యాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు.

**ఇందిరమ్మ ఇంటిని పరిశీలించిన కలెక్టర్...**

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో పర్యటించి నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక గృహ నిర్మాణాన్ని సందర్శించిన కలెక్టర్, లబ్ధిదారుతో మాట్లాడి నిర్మాణ పురోగతి, చెల్లింపుల పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వంచే అందాల్సిన చెల్లింపులు సమయానికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పనుల పురోగతిని వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు సమాచారం ఇస్తూ, మున్సిపాలిటీలో మొత్తం 143 ఇళ్లలో 83 ఇళ్లకు గ్రౌండింగ్ పూర్తయిందని తెలిపారు. మిగిలిన ఇళ్ల పనులను కూడా త్వరితగతిన ప్రారంభించి, లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పెబ్బేరు మునిసిపల్ చైర్మెన్ శ్రీనివాస్ గౌడ్, కృష్ణ కుమార్ రెడ్డి, డివైఎస్‌వో సుధీర్ రెడ్డి, తహసీల్దార్ సత్యనారాయణ, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.



ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్




సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

# వైద్యాధికారుల పనితీరు మెరుగుపడాలి

### వైద్య సిబ్బంది సమయపాలన కచ్చితంగా పాటించాలి

### బయోమెట్రిక్ విధానంలో హాజరు నమోదు తప్పనిసరి చేయాలి

### ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరగాలి

**గద్వాల ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ఇతర ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్యాధికారులు, సిబ్బంది తమ పనితీరును మెరుగుపరచుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. శనివారం ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించిన వైద్య, ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. తాను ఇటీవల జిల్లాలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేసినప్పుడు వివిధ సమస్యలను గుర్తించానన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పాత ఫైల్స్ క్లియరెన్స్, పనికిరాని ఫర్నిచర్ తొలగించాలని ఆదేశించినప్పటికీ చాలాచోట్ల చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత మెడికల్ అధికారులు బాధ్యతాయుతంగా లేకుంటే తమ కిందిస్థాయి సిబ్బంది కూడా – మిగతా3లో..

## ఉత్సాహంగా ట్రెడిషనల్ డే

### సంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్న విద్యార్థులు



సంప్రదాయ దుస్తులలో విద్యార్థినీలు

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయంలోని అకాడమిక్ ఆడిటోరియంలో ఎంబీఏ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో శనివారం ట్రెడిషనల్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ॥ పి రమేష్ బాబు హాజరై ప్రసంగించారు. పాలమూరు విశ్వవిద్యాలయంలో ఇలాంటి సాంప్రదాయ రోజు నిర్వహించడం చాలా సంతోషం అన్నారు. భారతదేశంలో విభిన్న మతాలు, కులాలు, ప్రాంతాలు, భాషలు, ఆచార వ్యవహారాలు ఆహారపు అలవాట్లు పాటిస్తూ పాటిస్తూ భిన్నత్వంలో ఏకత్వం ప్రపంచానికి చాటిచెప్పుతూ దేశం ముందడుగు వేస్తుంది అన్నారు. అలాంటి పరిస్థితులకు అనుగుణంగా పాలమూరు విశ్వవిద్యాలయంలో విద్యార్థిని విద్యార్థులు వివిధ కోర్సులను వివిధ ప్రాంతాలలో నుండి వచ్చి ఇక్కడ సోదర భావంతో కలిసిమెలిసి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. డా.డి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఎంబీఏ విద్యార్థులు ఇలా ట్రెడిషనల్ డే ( సాంప్రదాయ దినము) నిర్వహించడం చాలా సంతోషం అన్నారు. కళలు, సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, ఆహారపు అలవాట్లు అందరం కూడా గౌరవించుకునేవి గా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంబీఏ హెచ్‌ఓడి డా. జావేద్ మహమ్మద్ ఖాన్, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్, బాలికల వసతిగృహం వార్డెన్ డా. కె. నాగసుధ, డా. ఎం. అరుంధతి రెడ్డి డా. తేజ వర్ధన్, జూనియర్ అసిస్టెంట్ రామ్మోహన్ జీ, ఎంబిఏ విద్యార్థులు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.

## విద్య ద్వారానే బంగారు భవిష్యత్తు

### ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం




కళాశాల వార్షికోత్సవంలో ఉపాధ్యాయులు

**నారాయణపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** విద్య ద్వారానే విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును నిర్మించుకోవచ్చని ప్రిన్సిపల్ డా. మెర్సీ వసంత అన్నారు. స్థానిక శ్రీ చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ గవర్నమెంట్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో ప్రిన్సిపల్ డా. మెర్సీ వసంత అధ్యక్షతన కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు, యువతకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు,వివిధ రంగాల్లో నైపుణ్యాలను పెంపొందిస్తూ ఉపాధి అవకాశాలకు దారితీసే విధంగా కళాశాల పనిచేస్తోందని వివరించారు. విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడంలో ఈ కళాశాల విశేష ప్రతిభ కనబరుస్తోందన్నారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విజేతలకు ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రంగారెడ్డి, ఈ.నారాయణ గౌడ్, ఏ.భాస్కర్ రెడ్డి, బి.కృష్ణారెడ్డి, నిర్మల దేవి, జి.శ్రీనివాస్, రాజ్ కుమార్, లక్ష్మారెడ్డి, జైపాల్ రెడ్డి, కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృషితో ఆర్టీసీ బస్సు ప్రారంభం

### ఆర్టీసీ బస్సును ప్రారంభించిన సర్పంచ్ రాము నాయక్

**కోయిలకొండ ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి కృషితో కోదూరు నుంచి మల్కాపూర్ గేట్ వరకు ఆర్టీసీ బస్సులు ప్రారంభమ య్యాయని రాజు నాయక్ తండా సర్పం చు ఎం రాము నాయక్ తెలిపారు. శని వారం రాజునాయక్ తండా గేటు దగ్గర ఆర్టీసీ బస్సును సర్పంచ్ రాము నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఈ రూట్లో బస్సులు నడిచేవి కావన్నారు. దీంతో 10 గ్రామాల ప్రజలు ఎంతో ఇబ్బంది పడే వారన్నారు. జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే ఈ రూట్లో నరకయాతన అనుభవించే వారన్నారు. ఇప్పుడు నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ల కృషితో ఆర్టీసీ బస్సులు ప్రారంభం కావడంతో 10 గ్రామాల ప్రజలు, ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ సర్పంచ్ రవి కుమార్ యాదవ్, సోమ్లా నాయక్ తండా సర్పంచ్ లక్ష్మీబాయి, బోడోని గుట్ట తండా సర్పంచ్ రఘునాథ్, కేశవాపూర్ సర్పంచ్ రాణి చంద్, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత మన అందరి బాధ్యత : ఎస్పీ

**నారాయణపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** మహిళలపై జరుగుతున్న ప్రతి రకమైన హింసను అరికట్టడం, వారికి తక్షణ సహాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని జిల్లా ఎస్పీ డా. వినీత్ పేర్కొన్నారు. గృహ హింస, వరకట్న వేధింపులు, పనిచేసే చోట వేధింపులు, లైంగిక దాడులు, బాలికల అక్రమ రవాణా వంటి ఘటనలను అరికట్టేందుకు పోలీస్ శాఖతో పాటు మహిళా సంక్షేమ విభాగం సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సఖి వన్ స్టాప్ సెంటర్ బృందం ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి తమ కార్యకలాపాలను వివరించింది. సఖి కేంద్రం ద్వారా బాధిత మహిళలకు తక్షణ పోలీస్ సహాయం,అత్యవసర వైద్య సేవలు,కౌన్సిలింగ్,న్యాయ సహాయం,తాత్కాలిక వసతి వంటి సదుపాయాలు అందిస్తున్నట్లు తెలిపారు. అవసరమైతే సిబ్బంది బాధితుల వద్దకే చేరుకుని సేవలు అందిస్తారని పేర్కొన్నారు. 24 గంటలు అందుబాటులో ఉండే సఖి కేంద్రాన్ని సంప్రదించేందుకు 08506295181 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 181కు కాల్ చేయవచ్చని తెలిపారు. మహిళలు బాలికలు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మహిళల భద్రతపై అవగాహన పెంపు కోసం రూపొందించిన వాల్ పోస్టర్‌ను ఎస్పీ డా వినీత్ ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ద్వారా మహిళా హెల్ప్‌లైన్, సఖి కేంద్రం సేవలపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటర్ క్రాంతి రేఖ, కేస్ వర్కర్ చంద్రకళ, పారామెడికల్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. బాలికలు, స్త్రీలపై జరిగే హింసను ఆపుదాం వారికి అండగా నిలుద్దాం అనే లక్ష్యంతో ప్రభుత్వం, పోలీస్ శాఖ కట్టుబడి ఉన్నాయని ఎస్పీ స్పష్టం చేశారు. మహిళల భద్రత మన అందరి బాధ్యత అని పునరుద్ఘాటించారు.

## దేవరకద్ర నియోజకవర్గానికి రా .. హరీష్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

అత్యంత అవినీతిపరులు ఎవరు అంటే మీరని వస్తుంది హరీష్ రావు. గ్రామసభలో ప్రజలు అడ్డుకు న్నారు. నిలదీశారు. అంటూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నావ్, గ్రామసభ ల్లో పాల్గొంటే ప్రజల స్పందన నీకు తెలిసేది. గ్రామసభలో మేము పాల్గొన్నాం. గ్యారంటీల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా పాలన పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారు. ఇది తట్టుకోలేక కడుపులో విషం పెట్టుకుని తప్పుడు ఆరోపణలు చేస్తున్నావు. ఆరు గ్యారెంటీలలో మిగిలిన హామీలు త్వరలో పూర్తి చేస్తాం. మీరు చేసిన అడ్డగోలు అప్పు లకు నెలకు రూ. 6000 కోట్ల మిత్తిలు చెల్లిస్తున్న కారణంగా కొన్ని పథకాలు ప్రారంభించడానికి ఆలస్యమైందన్నారు. నువ్వు ఇరిగేషన్ మంత్రిగా ఉండి, మా దేవరకద్ర నియోజకవర్గంలో కోయిల్ సాగర్ పూర్తిచేసి..50, 000వేల ఎకరాల అదనపు ఆయకట్టుకు నీళ్లు ఇస్తామని చెప్పి, 50 ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదు అన్నారు. మేము చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రజలు బ్రహ్మరథం పట్టి, మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించారు. రాబోయే ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ పార్టీదే గెలుపు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచి 2034 వరకు అధికారంలో ఉంటామ ని ధీమా వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్. ఈ సమావేశంలో కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు నిర్మాతలు మీరే..

(మొదటి పేజీ తరువాయి)

అవసరం లేదని తల్లిదండ్రులకు సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ చదువుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన కోచింగ్ ద్వారా 116 మంది విద్యార్థులు ఇంజనీరింగ్, మెడికల్, అగ్రికల్చర్ వంటి కోర్సుల్లో ఉచిత సీట్లు సాధించారని గుర్తుచేశారు. విద్యార్థులకు అందిస్తున్న రీజనింగ్, ఇంగ్లీష్ శిక్షణ భవిష్యత్తులో అన్ని పోటీ పరీక్షలకు బలమైన పునాది అవుతుందని తెలిపారు. పిల్లల్లో "మేము కూడా సాధించగలం" అనే నమ్మకాన్ని పెంపొందించడం ఈకార్యక్రమం ప్రధాన లక్ష్యమని చెప్పారు.తల్లిదండ్రులు ప్రభుత్వపాఠశాలలపై విశ్వాసం ఉంచి, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం కూడా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ, వారి భవిష్యత్తును బలపరుస్తోందని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మెరిట్ స్కాలర్ షిప్ సాధించిన విద్యార్థులు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, వందేమాతరం ఫౌండేషన్ రవీందర్, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, శ్రీ లలితాంబికా దేవి ఆలయ అధ్యక్షులు గుముడవెల్లి భాస్కర్, రామకృష్ణ మఠం రాజ మల్లేష్, పిఆర్టీయు సంఘం అధ్యక్షులు మధన్ మోహన్ యాదవ్, కార్పొరేటర్ లు ఎంపి ప్రవీణ్ కుమార్, ఎస్. శేఖర్, ప్రశాంత్ , ఎంఇఒలు, ప్రధానోపాధ్యాయులు, వందేమాతరం కో ఆర్డినేటర్ రవీందర్ రెడ్డి,సోంభూపాల్ రెడ్డి, నాయకులు అజ్మత్ అలి, లీడర్ రఘు, విద్యా వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సొంతింటి కల ప్రజా పాలనతో సాధ్యమైనది

### నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా

### ఇందిరమ్మ రాజ్యం :ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



ఎమ్మెల్యేకి ఇందిరమ్మ లబ్ధిదారులు శాలువా కప్పి సన్మానిస్తున్న దృశ్యం

**ధరూర్ ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** మండలం పరిధిలోని నాగర్ దొడ్డి, వామన్ పల్లి గ్రామాలలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయింది. ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవానికి, నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ధరూర్ మండల గ్రామంలో సత్యమ్మ భర్త శివ మంజూరుకావడం జరిగింది. వామన్‌పల్లి గ్రామంలో పవిత్ర భర్త జయన్న నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు. ఎమ్మెల్యేకి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.ప్రజా పాలనలో భాగంగా గద్వాల నియోజకవర్గంలో ధరూర్ మండల పరిధిలోని నాగర్ దొడ్డి,వావనం పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం జరిగింది. నేడు ఇల్లు పూర్తి నిర్మాణం చేసుకొని ప్రారంభించుకోవడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగింది.గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది. దాదాపుగా 1500 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరఫున ధన్యవాదాలుఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎంకి, మంత్రికి,మా ఎమ్మెల్యేకి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతు, వామన్ పల్లి సర్పంచ్ పర్ణికా కృపాకర్ రెడ్డి,జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, సర్పంచ్ మల్లారెడ్డి, నారామణ నాయకులు ఉరుకుంద చంద్రశేఖర్ యుగంధర్ గౌడ్, భీమ్ రెడ్డి, గోవిందు, ఈశ్వర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 9న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు వనపర్తి జిల్లా పర్యటన

### గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రతిపాదన వ్యర్థం

### ప్రజాధనాన్ని లూటీ చేయడానికి కాంగ్రెస్ నాయకుల ప్రయత్నం

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,

### మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి

**వనపర్తి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** మాజీ మంత్రి మాజీ తన్నీరు హరీష్ రావు ఈనెల 9న గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రతిపాదన వ్యతిరేఖ అఖిలపక్ష పోరాట సమితి నాయకులు చేస్తున్న దీక్షలకు సంఘీభావం తెలపడానికి వస్తున్నారని వారి పర్యటన విజయవంతం చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. హరీష్ రావు పర్యటన కోసం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశములో నిరంజన్ రెడ్డి , రావులచంద్రశేఖర్ రెడ్డి కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర అత్యంత కీలకమైందని ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెచ్చి ప్రజలకు అండగా నిలవాలని అన్నారు. ప్రజా ధనాన్ని లూటీ చేయడానికి కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ప్రతిపాదన ముందుకు తెచ్చారని దీన్ని వ్యతిరేకిస్తూ రైతులు 97 రోజులుగా దీక్షలు చేస్తున్న పట్టించుకోకపోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తెలియజేస్తుందని అన్నారు. హరీష్ రావు పర్యటనతో రైతులకు ఖచ్చితంగా మేలు జరుగుతుందని మాజీ మంత్రి స్పష్టం చేశారు. ప్రజలు,నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో హరీష్ రావు పర్యటన విజయవంతం చేద్దాం అని రావుల చంద్రశేఖరరెడ్డి పిలుపునిచ్చారు. 99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక చేసేముందు ఆరు గ్యారంటీలు 11 డిక్లరేషన్లు,420హామీల గూర్చి ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 9వ తారీఖు హరీష్ రావు పర్యటనను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కెసిఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి అమానుషమని గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.

# నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, గ్రామ సర్పంచ్

**ధరూర్ ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** ధరూర్ మండల పరిధిలోని నాగర్‌దొడ్డి ఆర్‌అండ్‌ఆర్ సెంటర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. 30 లక్షల వ్యయంతో నిర్మాణమైన నూతన గ్రామపంచాయతీ భవనమును ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యేకి గ్రామ సర్పంచ్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. గ్రామ సర్పంచ్‌కు నూతన పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే శాలువా కప్పి ఘనంగా సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగర్ దొడ్డి గ్రామం ఆర్ అండ్ ఆర్ సెంటర్ నూతన గ్రామపంచాయతీ నిర్మాణం చేసినందుకు గ్రామ సర్పంచ్ కు హార్దిక శుభాకాంక్షలు ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం తప్పనిసరిగా ఉండాలి. గ్రామంలోని ప్రజలందరూ తమ సమస్యలను పరిష్కరించడానికి సర్పంచ్ కలవడానికి పంచాయతీ కార్యాలయం ఉండాలి అని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఉండడం వల్ల నే సమస్యల పైన సర్పంచ్ నేతృత్వంలో గ్రామ వార్డు నెంబర్స్ ప్రజలు కలిసి సమస్యలను పరిష్కరించడానికి ఒక వేదికగా గ్రామపంచాయతీ కార్యాలయం ఉంటుందని తెలిపారు.గ్రామంలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తూ గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ కలిసికట్టుగా సమిష్టిగా కృషి చేయాలి అప్పుడే గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతు, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, సర్పంచులు మల్లారెడ్డి,నారాయణ, నాయకులు భీమ్ రెడ్డి, ఉరుకుంద చంద్రశేఖర్,యుగంధర్ గౌడ్, బషీర్, ఉపసర్పంచ్ వార్డ్ నెంబర్స్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ ఫర్ సేవ సంస్థ సేవలు ఆదర్శం

### ఉదండపూర్ పాఠశాలలో 140 మంది విద్యార్థులకు స్కూల్

### బ్యాగ్ కిట్ల పంపిణీ : అభినందించిన ఆర్‌జెడి సోమిరెడ్డి



విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ కిట్లు అందజేస్తున్న దృశ్యం

**జడ్చర్ల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** యూత్ ఫర్ సేవ స్వచ్ఛంద సంస్థ సహకారంతో జడ్చర్ల మండల పరిధిలోని ఉద్దండపూర్ పాఠశాలలో ఒక్కొక్కరికి రూ.1000 విలువైన 140మంది విద్యార్థులకు స్కూలు బ్యాగ్ కిట్ (బ్యాగ్, కంపాస్ బాక్స్, 5 నోట్బుక్స్, కలర్ పెన్సిల్స్, స్కెచెస్, పర్స్, పౌచ్ మొదలైనవి) పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిఆర్‌టియు టిఎస్ మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపనోళ్ల సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జేడి సోమిరెడ్డి, జడ్చర్ల మండల విద్యాధికారి మంజులా దేవి పాల్గొని విద్యార్థులకు కిట్లు అందజేశారు. గ్రామ సర్పంచ్ తంగెళ్ళ శేఖర్, ఉప సర్పంచ్ నరేష్, ఏఏపిసి చైర్‌పర్సన్ పుష్పమ్మ, మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, శివకుమార్ పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ఎల్‌టిఏ అధ్యక్షులు సురేందర్ నాథ్, పాండునాయక్, రామదాసు, రామేశ్వరి, ప్రియదర్శిని రమా దేవి, హిమబిందు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన విద్యా సామాగ్రిని అందించడం ద్వారా యూత్ ఫర్ సేవా సంస్థ సమాజానికి ఆదర్శంగా నిలిచిందని పలువురు అభినందించారు.

# గ్రామ ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు కీలకం...

### -ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు

### పాటిస్తూ పునః ప్రారంభం నాటికి పూర్తి చేయాలి...



సీసీ కెమెరాల నియంత్రణను పరిశీలిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** గ్రామ ప్రజల సురక్షిత భద్రతకు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి తన సొంత నిధులు రూ.12లక్షల 50 వేలతో ఏర్పాటు చేసిన 67 సీసీ కెమెరాలను, గ్రామపంచాయతీ కార్యాలయంలో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీసీ కెమెరాల నీఘాలో గ్రామాలు సురక్షితంగా ఉంటాయన్నారు. నేరాల అదుపునకు సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయని తెలిపారు. గ్రామంలో ఒక్క సీసీ కెమెరా వంద మంది భద్రతా సిబ్బందితో సమానమన్నారు. గ్రామ అభివృద్ధికి గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి అందిస్తున్న సేవలను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీసీ కెమెరాల నిఘాలో గ్రామాలు మరింత సురక్షి తంగా మారుతాయని చెప్పారు. నేరాల నియంత్రణలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని, ఒక సీసీ కెమెరా వంద మంది భద్రతా సిబ్బందితో సమానమని ఆయన పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి చేస్తున్న కృషిని కలెక్టర్ ప్రశంసించారు. అలాగే రూ.70 లక్షలతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పరిశీలించి, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.గ్రామసర్పంచ్ చేస్తున్న అభివృద్ధి పనులపై కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం గ్రామంలో 5 కోట్లు రూపాయలతో నిర్మించనున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణపనులను కలెక్టర్ పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చదువుకున్న పాఠశాల నిర్మాణ పనులను వేగవంతంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పనులను పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాకలెక్టర్ వెంకట గ్రామసర్పంచ్ ఆశాదీప్‌రెడ్డి, ఇడబ్ల్యూ ఐడిసి ఇంజనీరింగ్ అధికారులు,కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం, సాయి రెడ్డి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులుపాల్గొన్నారు.

## పియూ రిజిస్ట్రార్‌కు సన్మానం



పియు రిజిస్ట్రార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయం పరిపాలన భవనం రిజిస్ట్రార్ కార్యాలయంలో పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ॥ పి రమేష్ బాబు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా బోధనేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ జి, ప్లంబర్ వెంకటేష్, సురేష్ మాస్టర్ , డ్రైవర్ నరసింహ, బాలకృష్ణ, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ఆడబిడ్డ కల్యాణానికి

## సర్పంచ్ ఆర్థిక సహాయం



కృష్ణ కూతురుకి ఆర్థిక సహాయం చేస్తున్న సర్పంచ్

**బిజినేపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** పేదింటి గిరిజన ఆడబిడ్డ కళ్యాణానికి చిన్న పీరు తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ మునీందర్ అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించారు. గ్రామంలో ప్రతి ఆడబిడ్డ పెళ్లికి అండగా ఉండి తన వంతుగా ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తానని చెప్పారు. గిరిజన కుటుంబాల్లోని మహిళలు ఆర్థికంగా ఎదగాలని, ఆడబిడ్డలు చదువులో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.గోవిందు నాయక్, హనుమంతు, రాజ్ కుమార్, కిరణ్,రాజు, దీపక్, బాబుజి,విజయ్, హునీయ, రవి, భాష, సోమ్లా తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చమ్మ పార్థివ దేహానికి నివాళి



బుచ్చమ్మ పార్థివ దేహానికి
నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి డా.సి. లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** జడ్చర్ల పట్టణానికి చెందిన కంచె పరుశవేధి సతీమణి కంచె బుచ్చమ్మ మరణించడంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, బి.ఆర్.ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు డా. సి. లక్ష్మారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ మేరకు ఆమె పార్థివ దేహానికి మాజీమంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. ఆయన వెంట జడ్పి మాజీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, కౌన్సిలర్ దేశవాళీ సతీష్, నాయకులు పిట్టల మురళి, ఇమ్ము, వీరేష్, రాజేష్, తదితరులు ఉన్నారు.

## ఇంటి వద్దనే బాధితులకు ఎఫ్ఐఆర్ నమోదు కార్యక్రమం ప్రారంభం

- బాధితుల వద్దకే పోలీసులు వచ్చేలా ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదు కార్యక్రమం ప్రారంభం
- నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పి డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి.పాటిల్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్4 ప్రభాతవార్త:** బాధితులకు వెంటనే న్యాయం లభించేలా సంఘటన స్థలంలోనే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తూ ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసే విధంగా రాష్ట్ర డిజిపి చేపట్టిన కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి. పాటిల్ తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే డయల్ 100 కి లేదా 112 లేదా మీకు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారికి కాల్ చేస్తే సంఘటన స్థలంలోనే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని సూచించారు. రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి ఆదేశాల మేరకునాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ కార్యక్రమం ప్రారంభించామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం బాధితులు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయలేని సందర్భాల్లో వారి ఇంటి వద్దనే సంఘటన వివరాలు ఫోన్ ద్వారా లేదా సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకొని వేగంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం,ఇలావారికి త్వరగా న్యాయం అందించడమే లక్ష్యమని చెప్పారు. ముఖ్యంగా ఫోక్సో కేసులు, ఈవ్‌టీజింగ్, తీవ్రమైనశారీరక నేరాలు, చైల్డ్ మ్యారేజ్, దొంగతనాలు, గృహ హింస, యాక్సిడెంట్, చైల్డ్ లేబర్ యాక్ట్, పని ప్రదేశంలో హరాస్మెంట్, మహిళలపై జరిగే ఏ విధమైన నేరాలపైన మహిళ పోలీస్ ఆఫీసర్ తో కలిసి వచ్చి వారి యొక్క ఫిర్యాదును స్వీకరించి న్యాయం చేసే విధంగా సహకరిస్తామని కాల్ చేసిన వెంటనే పోలీస్ వారు వేగంగా స్పందించి బాధితుల ఇంటి దగ్గరే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని తెలిపారు. ఒకవేళ మూగ, చెవిటి, కండ్లు లేని వాళ్ళ యొక్క ఫిర్యాదులను వారికి సంబంధించిన స్పెషల్ ఆఫీసర్లను తీసుకొని వచ్చి వారి యొక్క ఫిర్యాదులను న్యాయంచేసే విధంగా చేస్తామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసింగ్ సేవలు మరింత సమర్థవంతంగా, బాధితుల సౌకర్యంగా అందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా రన్ ఫర్ జీసస్



రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పండగలను పురస్కరించుకొని కల్వకుర్తి క్రిస్టియన్ యూత్ ఫెలోషిప్, కల్వకుర్తి పట్టణంలో అన్ని సంఘాల పాస్టర్లు, నాయకుల ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవాళి రక్షణ కోసం ఈ లోకంలో జన్మించారని, అందరిని సమానంగా చూడాలని, ప్రేమ కరుణ భావాలతో మెలగాలని సేవతో ఉండాలని చెప్పిన కరుణామయుడన్నారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన, పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఎంబిచర్చి నుంచి ప్రారంభమైన ఈరన్‌ఫర్ జీసస్ మహబూబ్‌నగర్ చౌరస్తా, హైదరాబాద్ చౌరస్తా, కూరగాయల మార్కెట్, బస్టాండ్ నుంచి ఎంబి చర్చి వరకు చేరుకుంది, కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్‌రెడ్డి, వివిధ సంఘాల పాస్టర్స్, నిర్వహణ కమిటీ సభ్యులు నేరటి రవి, నందు, యోహాను, శ్రీకాంత్, చింటు, జాయ్, అనేక చర్చల నుంచి క్రైస్తవులు వందలాది మంది పాల్గొన్నారు.

## 5 ఏండ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పౌష్టిక ఆహారం తినిపించాలి

- కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్ నాజియా మక్బూల్



పౌష్టికాహారం అందిస్తున్న కౌన్సిలర్

**కల్వకుర్తి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** 5ఏండ్ల వయస్సు లోపు చిన్నారులకు అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టిక ఆహారాన్ని తప్పనిసరిగా తినిపించాలని కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్ సూచించారు. శనివారం 18వ వార్డులోని అంగన్వాడీ కేంద్రాన్ని మున్సిపల్ కౌన్సిలర్ నాజియా మక్బూల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెచిన్నారుల తల్లిదండ్రులకు గుడ్లు,పాలు, పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. కౌన్సిలర్ నాజియా మక్బూల్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారుల తల్లులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ



పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్న సర్పంచ్ శివకుమార్

**చిన్న చింతకుంట, ఏప్రిల్4 ప్రభాతవార్త:** బాలింతలు, గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారంతో ఆరోగ్యవంతంగా ఉండాలని పర్దిపూర్ గ్రామ సర్పంచ్ తెలుగు శివకుమార్ తెలిపారు. శనివారం అంగన్‌వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వం నుంచి అందిస్తున్న పౌష్టికాహారం, గ్రుడ్లను పరిశీలించారు. నాణ్యమైన పౌష్టికాహారాన్ని బాలింతలు, గర్భిణీ స్త్రీలు తీసుకోవాలన్నారు. పౌష్టికాహారం లోపం కారణంగా బాలింతలతోపాటు తమ చిన్నారులు రక్తహీనతతో పాటు పలు రోగాల బారిన పడతారని అందుకే ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంతో పాటు గ్రుడ్లను క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. అంగన్‌వాడికి వచ్చే చిన్నారులకు పౌష్టికాహారంతో పాటుగా విద్యపై ఆసక్తి పెరిగేలా అంగన్‌వాడీ కార్యకర్తలు పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ ముదిరాజ్, మహాదేవగౌడ్, పంచాయతీ కార్యదర్శి కురుమయ్య, అంగన్‌వాడీ కార్యకర్త, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి



అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్న దృశ్యం

**నారాయణ పేట, ఏప్రిల్ 4 ప్రభాత వార్త :** నారాయణపేట జిల్లా కొత్తపల్లి గ్రామంలో లో గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని కొత్తపల్లి సర్పంచ్ ఆర్. నర్సిములు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలకు సరుకులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, కిశోర బాలికలు, బాలింతలకు అందిస్తున్న సరుకులను వినియోగించుకోవాలని సూచించారు. గర్భిణీలు ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్లు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండటంతో పాటు పుట్టబోయే శిశువు బలంగా జన్మిస్తాడన్నారు. బాలింతలు బలవర్ధక ఆహారం తీసుకోవడం వల్ల తల్లిపాలు సమృద్ధిగా ఉత్పత్తి అవుతూ, శిశువుకు వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని చెప్పారు అలాగే కిశోర బాలికలు కూడా పౌష్టికాహారం తీసుకోవడం చాలా అవసరమన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అక్షర జ్ఞానం తో పాటు ఆటపాటలు నేర్పించాలని సూచించారు. కేంద్రాల ద్వారా అందించే సరుకులు సకాలంలో పంపిణీ చేయాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, అక్కడి సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మమత, అంగన్‌వాడీ టీచర్ ఇందిరా, గ్రామస్తులు హన్మంతు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలతోనే జీవితానికి సార్థకత..

**కోట్ల వెంకట జాగృతి ఫౌండేషన్ నిర్వాహకులు రాధ రాందేవ్‌రెడ్డి**

**కోట్ల వెంకట జాగృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేత**




మాట్లాడుతున్న కోట్ల వెంకట జాగృతి ఫౌండేషన్ నిర్వాహకులు కోట్ల రాందేవ్‌రెడ్డి

**దేవరకద్ర, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** సామాజిక సేవా కార్యక్రమాలతోనే జీవితానికి స్వార్థకత చేకూరుతుందని కోట్ల వెంకట జాగృతి ఫౌండేషన్ నిర్వాహకులు రాధ రాందేవ్ రెడ్డి అన్నారు. శనివారం దేవరకద్ర మండలం గోపన్ పల్లి గ్రామానికి చెందిన కోట్ల వెంకట జాగృతి ఫౌండేషన్ నిర్వాహకులు రాధా రాందేవ్ రెడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో 100 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ వారి కూతురు జ్ఞాపకార్థంతో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ సంపాదనే ప్రధానం కారాదని సేవా కార్యక్రమాలకు సైతం కొంత మొత్తం వెచించి మనసుకు ప్రశాంతత చేకూర్చుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూనా సేవా కార్యక్రమాలను నిర్వహించి, సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఇతరులకు సహాయం చేయడం అవసరమైనప్పుడు తోడుగా నిలవడం సమాజానికి ఉపయోగపడే పనులు చేయడం ద్వారా మన జీవితం విలువైనదిగా మారుతుంది. మన కోసం జీవించడం సాధారణం ఇతరుల కోసం జీవించడం గొప్పతనమని జాగృతి ఫౌండేషన్ నిర్వాహకులు రాధా రాందేవ్ రెడ్డి అన్నారు. అదేవిధంగా రాందేవ్ రెడ్డి సేవా భారతి జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. ఈ గ్రామంలోని పాఠశాలకు దత్తత తీసుకొని మౌలిక సదుపాయాలనుఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఈ స్కూల్ పిల్లలకు పాఠశాలలో ప్రతి శుక్రవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం, చెట్లపంపిణీ విషయంలో కూడా శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హక్ మాట్లాడుతూ ముందుగా మా పాఠశాల తరఫున జాగృతి ఫౌండేషన్ రాధా రాందేవ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు మా పాఠశాలకు ఫౌండేషన్ నిర్వాహకులు లైబ్రేరియన్, మరెన్నో కార్యక్రమాలు దాదాపుగా రెండు లక్షల రూపాయల సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. మా పాఠశాలకు దత్తతగా తీసుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించడం అనేది కేవలం ఒక బాధ్యత మాత్రమే కాదు, అది మనసులోని మానవత్వాన్ని ప్రతిబింబించే గొప్ప లక్షణం అన్నారు. సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించి,వాటి పరిష్కారానికి ముందడుగు వేయడం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమాలునిర్వాహకులు నిస్వార్థ భావంతో పనిచేస్తూ, అవసరమైన వాటికి సహాయం చేయడం ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తున్నారన్నారు. విద్యార్థులు కూడా ఇలాంటి సేవా భావాన్ని అలవర్చుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని నేను ఆకాంక్షిస్తున్నాను అన్నారు.



విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లను అందిస్తున్న సర్పంచ్, జాగృతి నిర్వాహకులు

**పాఠశాల విద్యార్థుల విశేష స్పందన:** ఆరవ తరగతి పాఠశాల విద్యార్థులు సేవా కార్యక్రమాలకు విశేషంగా స్పందించారు. ఉత్సాహంతో పాల్గొని తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. విద్యార్థుల్లో సేవా భావం పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యతో పాటు సేవా దృక్పథం అలవర్చుకోవడం ద్వారా వారు మంచి పౌరులుగా ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాధా రాందేవ్‌రెడ్డి, ఫౌండేషన్ సెక్రటరీ చందన, గ్రామ సర్పంచ్ బాలరాజ్, ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హక్, ఉపాధ్యాయుల బృందం మరియు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, వల్లపు రెడ్డి ,వార్డ్ మెంబర్స్ కుమ్మరి బుచ్చన్న, ఉప్పరి రమేష్, వడ్డే ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.1800 కోట్లు దోచుకోవడానికి కాంగ్రెస్ నాయకుల ప్రణాళిక

- ఎమ్మెల్యే కప్పదాటుడు డ్రామాలు ఆపి రిజర్వాయర్ నిర్మాణంపై స్పష్టత ఇవ్వాలి : అఖిల పక్ష నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న అఖిల పక్ష నాయకులు

**వనపర్తి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణ వ్యతిరేఖ అఖిలపక్ష పోరాట సమితి నాయకుల పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పోరాట సమితి నాయకులు దొడ్ల రాములు, మహమూద్ మాట్లాడుతూ ఎదుల రిజర్వాయర్‌ఓటి(తూము) ద్వారా సాగునీళ్లు అందించడానికి అవకాశం ఉన్నా రూ.1800 కోట్ల ప్రతిపాదనలతో కమిషన్లు దండుకోవడానికి ఎమ్మెల్యే అండ్‌కో ప్రయత్నిస్తుందని దుయ్యబట్టారు. గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడం ద్వారా అనేక గ్రామాలు ముంపుకు గురికావడం కాక దాదాపు 1352ఎకరాలు సాగు భూమి పోతుందని వాపోయారు. 97రోజులుగా అఖిలపక్షం ఆధ్వర్యములో రైతులు,ప్రజలు దీక్షలు చేస్తున్న ఎమ్మెల్యే కానీ అధికారులు కానీ స్పందించకపోవడం వెనుక ప్రభుత్వ పెద్దల ఒత్తిడే కారణం అని ఆరోపించారు. ప్రజల అభిప్రాయాలు నిమిత్తం లేకుండా రిజర్వాయర్‌నిర్మాణ ప్రతిపాదనలు చేపట్టడం దారుణమని వెంటనే ప్రతిపాదనలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములోజిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, బి.బాలరాజు, తిరుపతయ్య, మాజీ సర్పంచులు రమేష్, సునీల్, శివరామ్ రెడ్డి, సేనాపతి, కురుమతి రెడ్డి, తెప్ప సురేష్, విజయ్ మోహన్, కృపాకర్ రెడ్డి, నిరంజన్, ప్రవీణ్ రెడ్డి, రామచంద్రయ్య, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహకరించండి

- దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి





మహా మండప నిర్మాణ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**చిన్న చింతకుంట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కోరారు. శనివారం సాయంత్రం స్నేహ కంపెనీ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే శ్రీకురుమూర్తి స్వామిని దర్శించుకున్నారు. శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా కొండపైగల స్వామివారి ప్రధానాలయంలో మహా మండపం నిర్మాణానికి గాను స్నేహ కంపెనీ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. స్వామివారి మహా మండపంతో ఆలయ రూపురేఖలు మారుతాయని, భక్తులకు దర్శనానికి ఎలాంటిఇబ్బందులు రాకుండా మహా మండప నిర్మాణం దాతల సహకారంతో నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. భవిష్యత్తులో మరో పేదల తిరుపతిగా శ్రీ కురుమూర్తి స్వామి దేవాలయం విరాజిల్లుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, దేవస్థాన మాజీ చైర్మన్లు సురేందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి లతోపాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

**జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎంఏ రషీద్**



పాఠశాలలో స్టాకును పరిశీలిస్తున్న జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎంఏ రషీద్

**నారాయణపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** విద్యార్థులకు నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎంఏ రషీద్ ఆదేశించారు. నారాయణపేట బాలుర మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయకాల ప్రార్థనల్లో పాల్గొన్న ఆయన,వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు పాఠశాల ప్రాంగణం,మరుగుదొడ్ల పరిశుభ్రతను పరిశీలించిన ఆయన,ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు అలాగే పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి, పరీక్షలను ధైర్యంగా రాయాలని ప్రోత్సహించారు. క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. అనంతరం సిబ్బందితో సమావేశమై పాఠశాల నిర్వహణ, విద్యార్థుల సౌకర్యాలు, ఆహార నాణ్యతపై చర్చించారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రతి అంశంలో జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**మక్తల్ టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** జక్లేర్ ఉపమండల హిందూ సమ్మేళన కమిటీ కోశాధికారి రాఘవేందర్‌గౌడ్ మాట్లాడుతూ హిందూ సమాజాన్ని చైతన్యపరిచి భారత్‌ను విశ్వగురు స్థానంలో నిలుపాలనే ఉద్దేశంతో జక్లేర్‌లో ఏప్రిల్ 5న జరుపబోయే హిందూ మహాసమ్మేళనాన్ని జక్లేర్ ఉప మండలంలోని గుడిగండ్ల, జవలాపూర్ మాధన్ పల్లి, సామాన్ పల్లి, రామసముద్రం, జక్లేర్, మంతన్‌గౌడ్, గొల్లపల్లి, టేకులపల్లి, కాచివార్, నర్సిరెడ్డిపల్లి గ్రామాల ప్రజలు కుటుంబ సమేతంగా హాజరై హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన కమిటీ కోశాధికారి రాఘవేందర్ గౌడ్ హిందూ సమ్మేళన కమిటీ నాయకులు నర్సిరెడ్డి, కావలి వెంకటేష్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, విష్ణు, వీరేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హిందూ సమ్మేళన కమిటీ కోశాధికారి రాఘవేందర్ గౌడ్

## జోరుగా పట్టణ ప్రణాళిక పనులు

**మక్తల్ టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు, మక్తల్ మున్సిపాలిటీ 16వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం వార్డు పరిధిలో స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు ముళ్లకంపలు, చెత్తాచెదారం ,తొలగించినట్లు వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని తెలిపారు. ఈ సందర్భంగా అల్కూరి పావని మాట్లాడుతూ వార్డ్ పరిధిలోని అన్ని రహదారుల వెంబడి మున్సిపాలిటీ జెసిబి సిబ్బందితో చెత్తాచెదారం తొలగించి,రోడ్డు ఇరువైపుల ఉన్న ముళ్ళకంపలను తొలగించివార్డ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పారిశుధ్యం మీద అవగాహన పెంచుకొని చెత్తను బయట పారేయకుండా చెత్త వాహనంలోనే చెత్తను వేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది చెన్న కేశవులు, మారెప్ప, వార్డ్ ఆఫీసర్ విష్ణుప్ప, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్, మార్కెట్ డైరెక్టర్ శాలం బిన్ ఉమర్, వల్లి దిన్, ప్రవీణ్ కుమార్ , కాలుద్దీన్ ఉమర్, ఆనంపల్లి రమేష్, కే.ప్రవీణ్ కుమార్, వల్లంపల్లి మధు, ప్రవీణ్ కుమార్, గఫర్, అంబదాస్ రావు, అజీజ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యువతకు నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఎం.చత్రు తెలిపారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సమన్వయంతో కేరళ రాష్ట్రంలోని కొచ్చిలో ఉన్న నైపుణ్యాభివృద్ధి సంస్థ (స్కిల్ డెవలప్మెంట్ ఇన్‌స్టిట్యూట్, కొచ్చి) సమన్వయంతో కేరళ రాష్ట్రంలోని కొచ్చిలో ఉన్న మే 2026లో ప్రారంభమయ్యే శిక్షణా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గిరిజన యువతకు 25 సీట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈశిక్షణా కార్యక్రమానికి అర్హత గల గిరిజన నిరుద్యోగ యువతీ యువకుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 10, 2026లోపు తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ ఎలక్ట్రిషియన్, ఇండస్ట్రియల్ వెల్డర్, ప్రాసెస్ ఇన్స్ట్రుమెంటేషన్ టెక్నీషియన్, ఫిట్టర్ ఫ్యాబ్రికేషన్, ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ వంటి కోర్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. శిక్షణ వ్యవధి 6నెలలు ఉండగా, రెసిడెన్షియల్ విధానంలో నిర్వహించబడుతుంది. టెక్నికల్ డిప్లొమా పూర్తి చేసిన వారు, ఫైనల్ ఇయర్ విద్యార్థులు, ఐటీఐ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని తెలిపారు. అభ్యర్థుల వయస్సు 25 సంవత్సరాలు ఉండాలని, ఎస్టీ అభ్యర్థులకు 2 సంవత్సరాల సడలింపు ఉంటుందని చెప్పారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజనం, లెర్నింగ్ మెటీరియల్స్, యూనిఫామ్, సేఫ్టీ షూస్ అందించబడతాయని తెలిపారు. శిక్షణ అనంతరం జాతీయ వృత్తి మరియు సాంకేతిక విద్య మండలి సర్టిఫికేట్‌తో పాటు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని వెల్లడించారు. ఈ అవకాశాన్ని నారాయణపేట జిల్లాలోని గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి విజ్ఞప్తి చేశారు .

## గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ ఉద్యోగులను వెట్టిచాకిరీ నుండి విముక్తి చేయాలి

**దామరగిద్ద , ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ ఉద్యోగులను వివిధ కార్యక్రమాల పేరుతో వెట్టి చాకిరీ చేయించడం అన్యాయమని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ఎక్కడ ఏ కార్యక్రమం జరిగినా ఈ ఉద్యోగులను పిలిపించి, వారి విధులకు సంబంధం లేని పనులు చేయించడం జరుగుతోందని ఆయన తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న బావోజీ జాతర సందర్భంగా కూడా వివిధ గ్రామ పంచాయతీల నుంచి ఉద్యోగులను తీసుకువచ్చి వెట్టి చాకిరీ చేయించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మల్టీ పర్పస్ ఉద్యోగులు అమాయకులై, ఈ పరిస్థితిని అధికారులు దుర్వినియోగం చేయకూడదని సూచించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్, డీపీవో వెంటనే స్పందించి, గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ ఉద్యోగులను వెట్టి చాకిరీ నుంచి విముక్తి చేసి, వారి విధులకు సంబంధం లేని పనులకు వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గాయత్రి నగర్‌లో ముళ్ల పొదల తొలగింపు

**అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : కౌన్సిలర్ భరత్**

**నారాయణపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణంలోని 7వ వార్డ్ పరిధిలో గల గాయత్రి నగర్ కాలనీలో రోడ్డుపై పెరిగిన ముళ్ల పొదలను జేసీబీ ద్వారా తొలగించారు. ఈ కార్యక్రమాన్ని వార్డ్ కౌన్సిలర్ నాడేపల్లి భరత్ ఆధ్వర్యంలో చేపట్టారు ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ గత పాలకులు కాలనీ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఇకపై గాయత్రి నగర్‌తో పాటు బాబా కాలనీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. కాలనీలో పరిశుభ్రత రహదారుల మెరుగుదల మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## విదేశాలలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

**గద్వాల ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో మైనారిటీ నిరుద్యోగ యువతకు విదేశాలలో వివిధ ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి సుషిత ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్ట్రేలియాలో వెల్డర్, స్ప్రే పెయింటర్, ప్యానెల్ బీటర్, కార్ మెకానిక్ వంటి ఉద్యోగాలతో పాటు ఒమన్ లో డైరెక్టర్ ఆఫ్ స్టడీస్ అండ్ డెలివరీ, చీఫ్ ప్రాజెక్ట్ అండ్ టెక్నికల్ ఆఫీసర్, క్లోత్ క్లీనర్, అగ్రికల్చర్ ఇంజనీర్, కొబ్బరి కోత కార్మికులు, కాంక్రీట్ 3డి ప్రింటర్ ఆపరేటర్ పోస్టులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా జర్మనీలో రిజిస్టర్డ్‌జనరల్ నర్స్, ట్రాన్స్‌మిషన్ లైన్ టెక్నీషియన్ ఉద్యోగాలు, ఖతర్‌లో రిజిస్టర్డ్ నర్స్ (పురుషులు, మహిళలు), హౌస్‌కీపింగ్, వెయిటర్లు, కుక్స్, హోటల్ రిసెప్షనిస్ట్ (మహిళలు మాత్రమే) అలాగే గ్రీస్‌లో స్పా థెరపిస్ట్ (మహిళలు మాత్రమే), ఎలక్ట్రిషియన్, మెయింటెనెన్స్, ప్లంబర్, లైఫ్‌గార్డ్స్, గార్డెనర్స్, క్లీనర్స్, డెలివరీబాయ్స్, ఫిషర్‌మెన్ ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అర్హత గల మైనారిటీ అభ్యర్థులు తమ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రూమ్‌నెంబర్ 8, జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ కార్యాలయాన్ని పని వేళలో సంప్రదించాలని కోరారు.

## హైవేపై లారీ బోల్తా : డ్రైవర్‌కు గాయాలు

**భూత్పూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండోవార్డు శేర్పల్లి(బీ) జాతీయ రహదారి–44పై టైల్స్‌తోహైదరాబాద్ నుంచి కర్నాటకలోని మంగళూర్‌కు వెళ్తున్న లారీ శేర్పల్లి(బి) స్టేజి వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. లారీ డ్రైవర్‌కుగాయాలయ్యాయి. హైవేవిస్తరణ పనులు జరుగుతున్నందున బీటీ రోడ్డును తవ్వడంతో రహదారి క్లియర్‌గా లేకపోవడంతో లారీ వేగంతో అదుపుతప్పి బోల్తా పడినట్లు తెలుస్తోంది.

## మురికి కాలువలో చెత్త తొలగింపు

**నారాయణపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** ఎంతోకాలంగా శుభ్రం చేయకుండా ఉండిపోయిన మెయిన్ రోడ్డులోని మురికి కాలువను మున్సిపల్ సిబ్బంది శుభ్రం చేశారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిద్ధన్ లక్ష్మణ్ 8వవార్డు కౌన్సిలర్ కందన్ పల్లి సత్యమ్మ మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, మున్సిపల్ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కాలువ శుభ్రపరిచినందుకు ప్రజలు కూడా సంతోషం వ్యక్తం చేశారు ప్రాంతంలో పారిశుధ్య సమస్యలుపరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు ఇదే విధంగా చర్యలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులుగొల్లలక్ష్మణ్, కురువమనోజ్, జరాగ్, రాము పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**వడ్డేపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** రామాపురం గ్రామానికి చెందిన రామస్వామి (40) గల వ్యక్తికి గత 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. 10 సంవత్సరాల తర్వాత తన భార్య పిల్లలురామస్వామిని వదిలేసి వాళ్ల పుట్టింటికి వెళ్లడం జరిగింది. రామస్వామి మద్యానికి బానిస కావడంతో మృతుని భార్య పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్లినట్లు సమాచారం. ప్రస్తుతం అతను నాలుగు సంవత్సరాల నుండి పక్షవాతం రావడంతో ఇంటిలో ఒంటరిగా ఉంటున్నాడు. శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఒంటరి జీవితం పై విరక్తి కలిగి ఇంటిలో ఉన్న చీరతో ఉరి వేసుకున్నట్లు మృతుడి తండ్రి ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నాగ శేఖర్ రెడ్డి తెలిపారు.